ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
ఎడిటర్ : నాగేంద్ర   పేజీలు : 4   సంపుటి : 1   - సంచిక 228   ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ గురువారం 28- 11 - 2024   వెల-6



# బిగుస్తున్న ఉచ్చు

జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) పూర్వ పీడీ శీనారెడ్డి అక్రమాలను నిగ్గుతేల్చేందుకు సర్వం సిద్ధమైంది. ఆయన అవినీతి వ్యవహారాలపై విచారణ ప్రారంభం కానుంది. గత వైసీపీ ప్రభుత్వంలో డ్వామా పీడీగా పనిచేసిన శీనారెడ్డి ఆ సమయంలో పెద్దఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదేవిషయమై ప్రభుత్వానికి కూడా భారీ సంఖ్యలో ఫిర్యాదులు వెళ్లాయి. సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ అన్సారియాకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయి. దీంతో డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు నేతృత్వంలో ముగ్గురు సీనియర్ అధికారులతో త్రిసభ్య కమిటీని ఆమె నియమించారు.

- ఒంగోలులోని డ్వామా కార్యాలయం
- శీనారెడ్డి అక్రమాలపై విచారణకు అంతా సిద్ధం
- డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు నేతృత్వంలో త్రిసభ్య కమిటీ నియామకం
- డ్వామా పీడీగా పనిచేసిన కాలంలో
- భారీగా అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదుల వెల్లువ
- ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం
- విచారణ చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు
- ఇప్పటికే కొనసాగుతున్న విజిలెన్స్ ఎంక్వయిరీ
- లోకాయుక్తలోనూ నమోదైన కేసు
- తాజాగా అన్సారియాకు మరికొన్ని ఫిర్యాదులు

2లో

# గంజాయి అమ్మేవారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమం కట్!

- నార్కోటిక్స్ నియంత్రణపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ
- ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఇకపై ఈగల్ గా మార్పు
- గంజాయి, డ్రగ్స్ పైఉక్కుపాదం మోపాలన్న లోకేశ్

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పూర్తిస్థాయి నియంత్రణకు యుద్ధం చేయాలని, ఇకపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఉక్కుపాదం మోపాలని ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటైన మంత్రుల ఉపసంఘం మూడో సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ భేటీకి హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ను 'ఈగిల్' గా మారుస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.సమావేశంలో నారా లోకేశ్ మాట్లాడుతూ గంజాయి, సాగు కట్టడికి టెక్నాలజీని వాడుకోవాలని సూచించారు.






# ప్రధానితో సమావేశంపై పవన్ స్పందన

- పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటన
- ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశం
- ప్రధాని ఎంతో విలువైన సమయాన్ని కేటాయించారన్న పవన్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీలో వరుస సమావేశాలతో బిజీబిజీగా గడిపారు. ప్రధాని నరేంద్ర మోదీని కూడా పవన్ కలిశారు. ప్రధానితో సమావేశంపై ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. ఊపిరి సలపనంత బిజీ షెడ్యూల్ లోనూ ప్రధాని ఎంతో విలువైన సమయాన్ని తమ కోసం కేటాయించారని, అందుకు ఆయనకు కృతజ్ఞ తలు తెలుపు కుంటున్నానని వెల్ల డించారు."ప్రధాని మోదీని నేను మొదటిసారిగా గాంధీనగర్ లో కలిశాను. అప్పటి నుంచి ఇప్పటివరకు కూడా ఆయనతో ప్రతి సమావేశం ఎంతో సుహృ ద్భావ వాతావరణంలో జరిగేది.

2లో

# సీఎం పదవి... ఏక్‌నాథ్ షిండే వ్యాఖ్యలపై స్పందించిన దేవేంద్ర ఫడ్నవీస్

- సీఎం ఎంపిక విషయంలో మోదీ, అమిత్ షా నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్న షిండే
- షిండే ప్రకటన చాలామంది సందేహాలను నివృత్తి చేసిందన్న దేవేంద్ర ఫడ్నవీస్
- త్వరలో నేతలను కలిసి నిర్ణయం తీసుకుంటామని వెల్లడి

2లో




# ప్రధాని మోదీని కలిసిన తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు

- మోదీని కలిసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్
- మోదీతో కాసేపు ముచ్చటించిన ప్రజాప్రతినిధులు
- రాజాసింగ్ భుజం తట్టిన ప్రధాని మోదీ

2లో



# తొందరపడి దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

- నేడు గుంటూరు, బాపట్ల జిల్లాల్లో మంత్రి నాదెండ్ల పర్యటన
- కల్లాల వద్దే ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యమని స్పష్టీకరణ
- రవాణా, గోనె సంచులు, కూలీలు కొరత లేకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరణ

2లో



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహారం మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు గుంటూరు, బాపట్ల జిల్లాల్లో పర్యటించారు. మంగళగిరి నియోజకవర్గం చిర్రావూరు, గుండె మెడ, దుగ్గిరాల మండలం గోడవర్రు, తెనాలి నియోజకవర్గం వల్లభాపురం మున్న ంగి, వేమూరు నియోజకవర్గం కొల్లూరు, ఈపూరు, కాప్రా, జంపని గ్రామాల్లో రోడ్డు వెంబడి ధాన్యం ఆరబోసిన రైతులతో మంత్రి మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసు కున్నారు.తొందరపడి దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని సూచించారు. కల్లాల వద్దే ధాన్యం కొనుగోలు చేస్తున్నామని... రవాణా నిమిత్తం లారీలు, గోనె సంచులు, కూలీలు కొరత లేకుండా చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. అనం తరం తెనాలి క్యాంప్ కార్యాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియా సమావేశం లో మాట్లాడారు. "ప్రతి జిల్లా నుంచి వచ్చిన సమాచారం మేరకు రైతుకు భరోసా నింపేం దుకు అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. గత ప్రభుత్వంలో ఇదే మిల్లుకి అమ్మాలని రైతులకు నిబంధన ఉండేది... ఆ నిబంధన తొలగిస్తూ రైతులకు నచ్చిన మిల్లుకు ధాన్యం అమ్ముకునే సౌకర్యం కల్పించాం.

# ప్రశ్నిస్తే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారు: కిషన్ రెడ్డి




# కేటీఆర్ నిర్మల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: సీతక్క డిమాండ్

2లో

- ఇథనాల్ పరిశ్రమకు బీఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతిచ్చిందని వెల్లడి
- ఇప్పుడు అబద్ధాలు చెబుతున్నారని కేటీఆర్‌పై ఆగ్రహం
- ఇథనాల్ పరిశ్రమ బీఆర్ఎస్ ముఖ్య నేత కుటుంబానిదేనన్న సీతక్క



# రఘురామ చిత్రహింసల కేసులో... విజయపాల్ కు 14 రోజుల రిమాండ్



# బిగుస్తున్న ఉచ్చు

**ఒంగోలు,** : వైసీపీ ఐదేళ్ల పాలనలో వివిధ సంస్థలు, ప్రభుత్వ శాఖల్లో అధికారులు, అధికార పార్టీ నేతలు కలిసి సాగించిన అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ఇటీవల వైద్యశాఖ, డీసీసీబీలలో విచారణ జరగ్గా.. ప్రస్తుతం డ్వామా వంతు వచ్చింది. సహకార శాఖకు చెందిన, జిల్లావాసి అయిన శీనారెడ్డి 2019–24 మధ్యకాలంలో దాదాపు నాలుగున్నరేళ్లపాటు డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేశారు. అప్పట్లో వైసీపీ పెద్దలతో సన్నిహిత సంబంధాలు నెరుపుతూ ఒకస్థాయి అధికార పార్టీ నేతలు, చివరకు కొందరు ఎమ్మెల్యేలను సైతం లెక్కపెట్టనంత స్థాయిలో శీనారెడ్డి వ్యవహరించారన్న విమర్శలు ఉన్నాయి. డ్వామాలో అంతా తానై ఇష్టారీతిన వ్యవహరించి భారీగా అవినీతికి పాల్పడటమే కాక ఒక వర్గం ఉద్యోగులు, సిబ్బందిని వేధింపులకు గురిచేశారన్న ఆరోపణలు పెద్దఎత్తున వచ్చాయి. పనిలో పనిగా తనకు గిట్టని శాఖ సిబ్బందిని సస్పెన్షన్లు, డిస్మిస్ చేసి అనంతరం వారి నుంచి లబ్ధిపొంది తిరిగి పోస్టింగులు ఇచ్చేవారని సమాచారం. ఇక తన హోదాకు మించి ఆఫీసు వాహనాల వాడకం, రోస్టర్ పాటించకుండా నియామకాలు ఇతర అనేక అంశాలలో పెద్దఎత్తున అరాచకాలు చేశారని తెలిసింది. కాగా ప్రభుత్వం మారిన తరువాత ఈ అంశాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఒంగోలుకు చెందిన డీసీసీబీ మాజీ చైర్మన్ ఈదర మోహన్ పలు అంశాలపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా డ్వామాలో శీనారెడ్డి కాలంలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ స్వామి సంబంధిత శాఖ మంత్రి అయిన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను గతంలోనే కోరారు.

**ప్రకాశం సజ్జల అంటూ**

సాధారణ ఎన్నికలకు ముందు శీనారెడ్డిని ఎన్నికల కమిషన్ సూచనలతో బదిలీ చేశారు. ఆ సమయంలో ఆయన.. 'మళ్లీ వైసీపీ ప్రభుత్వమే వస్తుంది.. నేనే మళ్లీ పీడీగా వస్తాను' అంటూ డ్వామా కార్యాలయంలో డాంబికాలు కూడా పలికారన్న చర్చ సాగింది. అయితే అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు అనంతరం ప్రకాశం జిల్లా సజ్జలకు స్వాగతం అంటూ డ్వామా కార్యాలయం వద్ద కొందరు వెటకారంగా బ్యానర్లు కూడా కట్టారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆపార్టీ నేతలతో శీనారెడ్డి ఏస్థాయిలో అంటకాగారన్నది ఆ ఘటన తేటతెల్లం చేసింది. మరోవైపు డ్వామా పీడీగా శీనారెడ్డి పనిచేసిన కాలంలో కింది నుంచి పైస్థాయి వరకు భారీగా అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు బలంగా వినిపించాయి. ఉపాధి పనుల్లోపెద్దఎత్తున అవకతవకలు, అక్రమాలు జరిగినా పట్టించుకోలేదు. సోషల్ ఆడిట్ బృందాలు వాటిని గుర్తించినా సరే మండల స్థాయిలో నిర్వహించే ప్రజావేదికలలో వాటన్నింటినీ రద్దుచేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. పైగా అక్రమాలకు పాల్పడిన వారికి వెన్నుదన్నుగా నిలిచి తాను కూడా భారీగా లబ్ధిపొందారన్న విమర్శలు వెల్లువెత్తాయి.

**సీఎంకు ఫిర్యాదు చేసిన దామచర్ల**

శీనారెడ్డి అవినీతి, అక్రమాలపై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఏకంగా సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. మరోవైపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి దృష్టికి కూడా ఈదర మోహన్ తీసుకెళ్లడంతో ఆమె కూడా ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ ఫిర్యాదులపై విజిలెన్సు విచారణకు ఆదేశించారు. ప్రస్తుతం అది కొనసాగుతోంది. ఇక పొదిలికి చెందిన మహిళా న్యాయవాది ఒకరు శీనారెడ్డిపై లోకాయుక్తలో ఫిర్యాదు చేయగా ప్రస్తుతం విచారణకు వచ్చింది. అలాగే మరో నలుగురైదుగురు ఇతర వ్యక్తులు, డ్వామాలోని కొందరు ఉద్యోగులు కూడా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పలువురు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కూడా శీనారెడ్డి వ్యవహారాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టిలో పెట్టారు.

# గంజాయి అమ్మేవారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమం కట్!

గంజాయి సాగు ధ్వంసానికి డ్రోన్లను వినియోగించాలని ఆదేశించారు. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో 10 మందితో ఈగల్ కమిటీలు ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గంజాయి కేసుల్లో ఇరుక్కున్న వారి ఫొటోలను ప్రత్యేక వెబ్ సైట్ లో, పోలీస్ స్టేషన్ లో పొందుపర్చాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. గంజాయి, డ్రగ్స్ విక్రయించే వారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమం కట్ చేయాలని సభ్యులు అభిప్రాయపడ్డారు.

గంజాయి పండించకుండా అవగాహన కల్పించడంతో పాటు వారికి ప్రత్యామ్నాయం కూడా కల్పిస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఈ సమావేశంలో పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందించాలని నిర్ణయం తీసుకున్నట్టు ఆమె వివరించారు.

ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అనిత, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, సంధ్యారాణి, డీజీపీ ద్వారకా తిరుమలరావు, 'ఈగిల్' ఐజీ రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ నిర్మల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: సీతక్క డిమాండ్

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ ఇథనాల్ పరిశ్రమకు బీఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతులు ఇచ్చిందని, ఇప్పుడు అబద్ధాలు చెబుతున్న కేటీఆర్ నిర్మల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. అబద్ధాల పునాదుల మీద తిరిగి అధికారంలోకి రావాలని బీఆర్ఎస్ భావిస్తోందని విమర్శించారు.

ఆమె మాట్లాడుతూ... ఇథనాల్ పరిశ్రమ బీఆర్ఎస్ ముఖ్య నేత కుటుంబానికి చెందినదేనని ఆరోపించారు. అందుకే ఈ కంపెనీకి అనుమతులు ఇచ్చింది కూడా గత బీఆర్ఎస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలే అన్నారు. ఈ పరిశ్రమ విషయంలో కుట్రలు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు.

దీనికి సంబంధించిన కంపెనీలో బీఆర్ఎస్ ముఖ్యనేత కొడుకు, అల్లుడు డైరెక్టర్లుగా ఉన్నారని తెలిపారు. దీనిపై కేటీఆర్ సమాధానం చెప్పాలని నిలదీశారు. ఇథనాల్ ఫ్యాక్టరీపై

బీఆర్ఎస్ దొంగనాటకాలు బంద్ చేయాలన్నారు. గత ప్రభుత్వం ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతులిస్తే తమ ప్రభుత్వం నిలిపేసిందన్నారు. కిరాయి మనుషులతో సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రఘురామ చిత్రహింసల కేసులో... విజయపాల్ కు 14 రోజుల రిమాండ్

**కస్టడీలో రఘురామను చిత్రహింసలు పెట్టారంటూ విజయపాల్ పై ఆరోపణలు**
**నాడు సీఐడీ అదనపు ఎస్పీగా ఉన్న విజయపాల్**
**నిన్న అరెస్ట్ చేసిన ఒంగోలు పోలీసులు**
**నేడు కోర్టులో హాజరుపరిచిన వైనం**

ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ విశ్రాంత ఏఎస్పీ విజయపాల్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. విజయపాల్ ను నిన్న ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణ అనంతరం పోలీసులు అరెస్ట్ చేశారు. ఇవాళ ఆయనను గుంటూరు తరలించి, కోర్టులో హాజరుపరిచారు.

విజయపాల్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరారు. రఘురామకృష్ణరాజును చిత్రహింసలు పెట్టడం వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. దీని వెనుక కుట్రదారులు ఎవరో తేలాలంటే విజయపాల్ ను కస్టడీలోకి తీసుకుని విచారించాల్సి ఉందని పోలీసులు కోర్టుకు వివరించారు. ఈ క్రమంలో, న్యాయస్థానం విజయపాల్ కు రెండు వారాల రిమాండ్ విధించింది.

## బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన




**మహానంది, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఎంపీడీవో మహబూబ్ దౌల,ఈవోఆర్డి నాగేంద్రుడు పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు సాంఘిక దురాచారం,నేరమన్నారు.బాలికల విద్య,రక్షణ,ఆరోగ్యం,వారి అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలోపంచాయతీ సెక్రెటరీలు భాస్కర్ సుమాంజలి సుహాసిని లక్ష్మీ ప్రసన్న ఇర్ఫాన్ ,నాగేంద్ర నాయక్,ఎంజిఎన్ఆర్జిఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.




## సోలార్ కంపెనీకి చెందిన విలువైన కేబుల్ వైర్లు దొంగతనం చేసిన వ్యక్తులు అరెస్ట్



**నంద్యాల క్రైం, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పాణ్యం మండలము, కందికాయపల్లి గ్రామ శివర్లో ఉన్న సోలార్ కంపెనీలో దొంగతనం చేసిన ముద్దాయిలను పట్టుకొని వారి వద్ద నుండి సుమారు 2 లక్షల విలువైన కేబల్ వయర్ ను పాణ్యం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**ముద్దాయిలు** ఖాదర్ వలి, వయస్సు 40 సం: రాలు, తండ్రి షేక్ చిన్న రసూల్ బాష, ఆంజనేయకొట్టాల గ్రామము, మహానంది మండలము. గోస గుర్రప్ప, వయస్సు 30 సం: తండ్రి మిఖిల్, మహాదేవపురం గ్రామము, సిరివెళ్ల మండల, దూదేకుల గుర్రప్ప, వయస్సు 26 సం: రాలు, తండ్రి గుర్రప్ప, కొటూకొండ గ్రామము, రుద్రవరం మండలం, పల్లె వెంకటయ్య, వయస్సు 28 సం: తండ్రి రమణయ్య, శ్రీరంగాపురం గ్రామము, రుద్రవరం మండలం, ముత్తుకూరి ఓబులెసు, వయస్సు 36 సం: తండ్రి నరసింహులు, ఆర్టీసి కాలనీ, క్రాంతి నగర్, నంద్యాల టౌన్

**కేసువివరాలు** సోమవారము రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పాణ్యం మండలము, కందికాయపల్లి గ్రామ శివార్లలో ఉన్న సోలార్ కంపెనీ లో ఉన్న సుమారు 2000 మీటర్ల కాపర్ కేబల్ ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించుకొని పోయినారని అనుపూరు దానం రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాణ్యం ఎస్ఐ కేసు నమోదు చేశారు. ?కేసు దర్యాప్తు విషయంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, నంద్యాల డిఎస్పి శ్రీనివాస రెడ్డి, పాణ్యం సిఐ కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్యర్వంలో పాణ్యం ఎస్ఐ, వారి సిబ్బంది కలసి కేసును పూర్తిగా విచారించి బుధవారం కందికాయపల్లి గ్రామం దగ్గరలో ఉన్న పెద్దమ్మ గుడి వద్ద ఉన్న పై తెలిపిన ముద్దాయిలను అరెస్టు చేసి విచారించగా, సదరు వ్యక్తులను బుధవారం రాత్రి ఒక ఆటో ఏపీ 21 టీ హెచ్ 3662, హోండా శైన్ మోటార్ సైకిల్ లో పాణ్యం మండలం, కందికాయపల్లి గ్రామము వద్ద ఉన్న సోలార్ ప్రాజెక్టు లో ప్రవేశించి, అక్కడ ఉన్న కాపర్ కేబల్ ను దొంగలించి, అదే రోజు కొంత భాగం అమ్ముకొని మిగిలిన కాపర్ వయర్ ను ల్ తీసుకొని పోవడానికి కందికాయపల్లి గ్రామ పొలిమేరలో ఉన్న పెద్దమ్మ గుడి రాగా పాణ్యం ఎస్ఐ వారి సిబ్బందితో పట్టుకొని వారి వద్ద ఉన్న 2000 మీటర్లు కాపర్ కేబల్ ను, ఆటొ ను , ఒక హోండా శైన్ మోటార్ సైకిల్ 3 సెల్ ఫోన్ లను రికవరీ చేసి పాణ్యం ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

**మహానంది, నవంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది సమయపాలన పాటించాలని నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆదేశించారు. తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు భగవాన్ దాస్, సిబ్బందితో కలిసి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే వారి పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలని కోరారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం తిమ్మాపురం లోని ఏపీ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు జరుగుతున్న వైద్య, ఆరోగ్య పరీక్షల కార్యక్రమం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నంద్యాల



జిల్లాలో 30 పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట డాక్టర్ భగవాన్ దాస్, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో నాణ్యత లోపించరాదు

**తంబళ్లపల్లె,** ఉపాధి హామి పథకంలో బాగంగా చేపడుతున్న గోకులాలు, సీసీ రోడ్లు తదితర నిర్మాణపు పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని క్వాలిటీ కంట్రోలర్ ఉమామహేశ్వర్ హెచ్చరించారు. బుధవారం ఆయన ఉపాధి ఇంజనీర్ రామన్నతో కలసి తంబళ్లపల్లె, రేణుమాకులపల్లె, కుక్కరాజుపల్లె, రెడ్డికోట గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, గోకులాల నిర్మాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో పల్లెపండుగ కార్యక్రమంలో బాగంగా

మంజూరైన సీసీ రోడ్లు, గోకులాల నిర్మాణాలను నాణ్యతతో వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు శంకర, వెంకట్రమణ, శేఖరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# సీఎం పదవి... ఏక్‌నాథ్ షిండే వ్యాఖ్యలపై స్పందించిన దేవేంద్ర ఫడ్నవీస్

ఏక్‌నాథ్ షిండే ప్రకటన చాలామంది సందేహాలను నివృత్తి చేసిందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి రేసులో ముందున్న దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు.

ముఖ్యమంత్రి రేసులో ప్రధానంగా ఫడ్నవీస్ పేరు వినిపిస్తోంది. సీఎం ఎంపిక విషయంలో ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలదే తుది నిర్ణయమని, వారు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఫడ్నవీస్ స్పందించారు.

మహాయుతి కూటమిలో ఎప్పుడూ ఒకరిపై మరొకరికి భిన్నాభిప్రాయాలు లేవని, ఏ విషయంలో అయినా తాము కలిసి కూర్చొని నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

తాము కలిసే నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదవి విషయంలోనూ అది వర్తిస్తుందని అభిప్రాయపడ్డారు. కొంతమందిలో కొన్ని అనుమానాలు ఉన్నాయని, ఈరోజు షిండే వ్యాఖ్యలతో వారికి అర్థమై ఉంటుందన్నారు. త్వరలో తాము పార్టీ అగ్రనేతలను కలిసి నిర్ణయం (సీఎం పదవిపై) తీసుకుంటామన్నారు.

మహారాష్ట్ర సీఎం పదవికి ఏక్ నాథ్ షిండే ఇప్పటికే రాజీనామా చేశారు. అయితే, నూతన ప్రభుత్వం కొలువుదీరేంత వరకు గవర్నర్ కోరికపై షిండే ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగనున్నారు.

## ప్రధానితో సమావేశంపై పవన్ కల్యాణ్ స్పందన

ప్రతి సమావేశం తర్వాత కూడా ఆయన పట్ల ఆరాధనా భావం కలిగేది. దేశం పట్ల ఆయన ప్రేమ, నిబద్ధత నిజంగా స్ఫూర్తిదాయకం" అని పవన్ కల్యాణ్ వివరించారు.

## తొందరపడి దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు: నాదెండ్ల మనోహర్

ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.1,100 కోట్ల మేర ధాన్యం కొనుగోలు చేశాం. గత సంవత్సరం గత ప్రభుత్వం చేసిన కొనుగోలుతో పోల్చుకుంటే 100 శాతం కొనుగోలు పెరిగింది. రైతు నుంచి ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే 24 గంటల నుంచి 30 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమవుతుంది. కల్లాల వద్ద రైతు నుంచి ధాన్యం కొనుగోలు కోసం లారీలు,గోతాలు, హమాలీలు కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించాం.

గతంలో జీపీఎస్ విధానం ఉండేది. ఎక్కడైతే జీపీఎస్ విధానం ఉందో ఆ నిబంధనను కూడా తొలగించమని చెప్పాం. ఐదు జిల్లాల్లో వాతావరణ ఇబ్బందులు కారణంగా జీపీఎస్ తో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని, రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో ఆదేశాలు ఇచ్చాం.

అనేక ప్రాంతాల నుంచి వచ్చిన సమాచారం మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ అద్భుతంగా జరుగుతుంది. ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే రైతు ఖాతాలో నగదు జమ కావడంతో రైతులు చాలా ఆనందంగా ఉన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో ధాన్యం కొనుగోలుపై రైతులకు మేలు జరిగేందుకు అనేక సంస్కరణలు చేశారు. రైతులు తమ మొబైల్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(%ూ×%) ఉపయోగించి వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్మకం జరపవచ్చు. ఎప్పుడు అమ్ముకోవాలో కూడా తానే నిర్ణయించుకోవచ్చు... నమ్మకంతో ప్రభుత్వానికి ధాన్యం అమ్మి రైతులు మద్దతు ధర పొందాలి" అని సూచించారు.

## ప్రధాని మోదీని కలిసిన తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు

ప్రధాని నరేంద్రమోదీని తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిశారు. వారితో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కూడా ఉన్నారు. వారు ప్రధాని మోదీకి శాలువా కప్పి సత్కరించారు. ఎంపీలను, ఎమ్మెల్యేలను ప్రధాని ఆప్యాయంగా పలకరించారు. వారితో వివిధ అంశాలపై మాట్లాడారు.

ప్రధానిని కలిసిన వారిలో ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ధర్మపురి అర్వింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు రాజాసింగ్, కాటిపల్లి వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు. మోదీ ఈ సందర్భంగా రాజాసింగ్‌ను తన దగ్గరకు పిలిచి భుజం తట్టారు.

## ప్రశ్నిస్తే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారు: కిషన్ రెడ్డి

**ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదన్న కిషన్ రెడ్డి**
**తన డీఎన్ఏ బీజేపీ అని వ్యాఖ్య**
**రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపడుతోందని ఆవేదన**

తెలంగాణలో ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు తప్ప ఏమీ సాధించలేదని అన్నారు. సమస్యలపై మాట్లాడితే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారని... తన డీఎన్ఏ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. మిగిలిన వారి మాదిరి 10 పార్టీలు మారిన డీఎన్ఏ తనది కాదని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను డిసెంబర్ 1 నుంచి 5 వరకు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్రం నష్టపోతుందని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపడుతోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిర్మాణాత్మక పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు.



# పాములపాడులో నూతన అంగన్వాడి భవనాన్ని ప్రారంభం చేసిన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయ సూర్య

**పాములపాడు నవంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్):-** పాములపాడు మండలంలోని, ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్రం భవనాన్ని నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త.జయసూర్య రిబ్బన్ కటింగ్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్యకు పాములపాడు లో అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని కోరుతూ జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు నల్లమల.అబ్రహం, ఇస్కాల గ్రామంలోని భవనాసి వాగుపై వంతెన నిర్మించాలని కోరుతూ టిడిపి నాయకుడు ఎం.జాన్ బాబు లు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.

అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్) నుండి వచ్చిన పాములపాడు మండలంకు చెందిన ఎమ్.గఫూర్ కి 1,13,706/-రూపాయల చెక్కును నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాండ్ర. సురేంద్రనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి,తిమ్మారెడ్డి, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ %ు% మండల టిడిపి నాయకులు జి. హరి ప్రసాద్ యాదవ్, పాములపాడు మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్.అబ్దుల్ హాఫీస్, భానుముక్కల బండ్లమూరి.వెంకటేశ్వరరావు, జూటూరు నాయిని మధు, పాములపాడు సి.గోవిందు, సిడిపిఓ- కోటేశ్వరమ్మ, ఎంపీపీ- టీ.సరోజినీ వర్జీనియా, ఎంపీడీవో- యన్. చంద్రశేఖర్, పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ నాగలక్ష్మి దేవి,ఎంఈఓ- బాలాజీ నాయక్, డిటి-పఠాన్ బాబు, గ్రామ సర్పంచ్ మేకల భాగ్యమ్మ, ఎంపీటీసీ- నల్లమల రమాదేవి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపిఎం- విమలమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగ శేషులు,శివ శంకర్ స్వామి, మిట్టకందాల భీమశంకర్, రఘురామిరెడ్డి, నబిసా, ఏం. రాజశేఖర్, ఎం.భాస్కర్, వేంపెంట నాగేశ్వర్ నాయక్, ఎన్. స్వాములు, అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడి వర్కర్లు శివలక్ష్మి, నాగమణి, నాగమద్దమ్మ, పోలీస్ సిబ్బంది, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.







## అంగన్వాడీలు సమయపాలన పాటించాలి

### సిడిపిఓ తేజేశ్వరి :



**ఆళ్లగడ్డ నవంబర్ 27 ప్రజా రిపబ్లిక్ న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తలు కచ్చితంగా సమయపాలన పాటిస్తూ అంగన్వాడీ కేంద్రాలను నిర్వహించాలని ఆళ్లగడ్డ ఐ సి డి యస్ ప్రాజెక్టు అధికారిని తేజేశ్వరి అన్నారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయ ఆవరణంలో అంగన్వాడీ కార్యకర్తలకు సిడిపిఓ తేజేశ్వరి సెక్టార్ అంగన్వాడీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అంగన్వాడి కార్యకర్తలు ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతుల ఆదాయాన్ని పెంచడంలో సేంద్రియ ఎరువులు కీలకం





### భవిష్యత్ తరాలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడంలో సేంద్రియ వ్యవసాయం ప్రముఖ పాత్ర

### రసాయనిక ఎరువుల ఉత్పత్తిని తగ్గించండి

**ఆళ్ళగడ్డనవంబర్ 27 ప్రజా రిపబ్లిక్ న్యూస్:** సేంద్రీయ వ్యవసాయం ద్వారానే భవిష్యత్ తరాలకు సంపూర్ణ ఆరోగ్యం అందించే వారమవుతామని వినూత్న ఆగ్రోటిక్ ఎల్ ఎల్ పి సంస్థ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్, ఏ ఎస్ ఎం మోహన్ కుమార్, ఫిల్ అసిస్టెంట్ ప్రశాంత్ భరత్ లు అన్నారు.

బుధవారం నంద్యాల జిల్లా కోయిలకుంట్ల మండలం లింగాల గ్రామంలో వినుత అగ్రోటిక్ ఎల్.ఎల్.పి సంస్థ ఆధ్వర్యంలో రైతన్నలకు సేంద్రియ వ్యవసాయం, సేంద్రియ ఎరువులు ప్రాధాన్యత తదితర అంశాలపైఅవగాహన సదస్సును నిర్వహించారు. సేంద్రియ ఎరువుల ద్వారా వ్యవసాయం పర్యావరణానికి మేలైనదని ఇది కేవలం రైతుల ఆదాయాన్ని పెంచడంలోనే కాకుండా భవిష్యత్ తరాలకు ఆరోగ్యమైన ఆహారాన్ని అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సేంద్రియ ఎరువులు వ్యవసాయ రంగంలో శాశ్వత మార్గంలో నిలబెట్టగలన్నారు.అధిక పంటల దిగుబడి పెంచడానికి రైతన్నలు సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు. "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" సంస్థ రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ంఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో మాజీ మంత్రి. ఏ రాసు ,మాజీ ఎమ్మెల్యే శిల్ప



**వెలుగోడు నవంబర్ 27 రిపబ్లిక్ న్యూస్**వెలుగోడు మండల మోత్కూరు ఎంపీటీసీ మారంతల ఈశ్వరమ్మ, మాజీ సర్పంచ్ నాగేశ్వర్ రెడ్డి గారి దంపతుల కుమారుడు సురేందర్ రెడ్డి వివాహానికి మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి, మాజి మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి , వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి, వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త నాయకులు శిల్పా భువనేశ్వర రెడ్డి హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలకు వీరితోపాటు వైసీపీ నాయకులు దేశం తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి, సుదర్శన్, ఆత్మకూరు ఏపీపీ అసిఫ్ అలి ఖాన్ ప్రముఖులు హాజరై వధూవరులను దీవించారు.

## పి ఆర్ టి యు మండల నూతన కార్యవర్గం ఎన్నిక.



**వెలుగోడు నవంబర్ 27 రిపబ్లిక్ న్యూస్** నంద్యాల జిల్లా వెలుగోడు మండల పి ఆర్ టి యు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ జాన్ బాషా పర్యవేక్షణలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి పీ నూర్ అహ్మద్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా సయ్యద్ మొయినుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా ఎం అబ్దుల్ ఆహాద్ అసోసియేట్ అధ్యక్షుడు గా శ్రీకాంత్ రెడ్డి మహిళా ఉపాధ్యక్షురాలుగాహాజిరాబి కార్యదర్శులుగా పి బ్రహ్మం, షేక్ మౌలాలి, శంషాద్ లను ఎన్నుకొన్నారు.అదేవిధంగా జిల్లా కౌన్సిలర్ లుగా ముని రెడ్డి, ప్రసన్నకుమార్ ,మోమిన్ ఇస్మాయిల్ ,బాబూజీ నాయక్ ఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మొయినుద్దీన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తామన్నారు. తమపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు పి ఆర్ టి యు నాయకులకు సభ్యులకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశైలం రిజర్వాయర్ నుండి విద్యుత్ ఉత్పత్తిని వెంటనే ఆపండి

ప్రకృతి కనికరించినా, శ్రీశైలం రిజర్వాయర్ ను ఖాళీ చేస్తున్న పాలకుల వైనంపై రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యుత్ ఉత్పత్తి పేరుతో శ్రీశైలం ప్రాజెక్టు నుండి దిగువకు నీళ్ళు వదలుతున్న అంశంపై బుధవారం నంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడారు.. ఈ సందర్భంగా త్రాగు, సాగు నీటి రక్షణకు రూపొందించిన శ్రీశైలం రిజర్వాయర్ విధివిధానాలను వివరిస్తూ ...

వందలాది %ఎ౩% ల నీళ్ళు శ్రీశైలం దాటి దిగువకు వెళ్ళినప్పటికీ రాయలసీమలోని ప్రాజెక్టుల ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీటిని అందించడంలో రాష్ట్ర జలవనరుల శాఖ విఫలమయిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విమర్శించారు. ఈ వర్ష సంవత్సరంలో జూన్ మొదటి నుండి నేటి వరకు కృష్ణా, తుంగభద్ర నదుల పరవళ్ళతో 1532 టీ యం సి లనదీ జలాలు శ్రీశైలం రిజర్వాయర్ కు చేరాయి. దాదాపు 100 రోజుల పాటు నిరంతర ప్రవాహం కొనసాగినప్పటికీ కృష్ణా, పెన్నా జలాల సంరక్షణలో పాలకుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. తెలుగుగంగ, గాలేరు - నగరి, హంద్రీ - నీవా, వెలుగొండ ప్రాజెక్టుల నిర్మాణాలకు, నీటి వినియోగానికి రాష్ట్ర విభజన చట్టం అనుమతులు ఇచ్చిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ నేటికి కూడా ఆయా ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టకు నీరు లభించడం లేదని ఇది జలవనరుల శాఖ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. సుమారు 885 టీ యం సిల కృష్ణా నదీ జలాలు సముద్ర గర్భంలో కలిసినప్పటికీ, లక్షల ఎకరాల సాగునీరు, అనేక ప్రాంతాలలో త్రాగునీరు లభించని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

త్రాగునీరు, సాగునీరు అవసరాలు తీరిన తరువాతనే విద్యుత్ శక్తి ఉత్పత్తి చేపట్టాలని రాష్ట్ర విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఈ విధివిధానాలలో ఏ ఒక్కటి కూడా అమలు పరచడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతోందని విమర్శించారు. నీటి పారుదల ప్రయోజనాలను ఏ విధంగానూ భంగం కలగకుండా విద్యుత్ ఉత్పత్తి చేయాలనీ, నాగార్జున సాగర్ ఆయకట్టుకు కేటాయించిన నీటి పరిమాణానికి లోబడే విద్యుత్ ఉత్పత్తి చేయాలని ప్రాజెక్టు అనుమతులలో పొందుపరిచినప్పటికీ వాటిని కాలరాచి నీటిని దిగువకు తోడేయడం శోచనీయమన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ వరకు 150 టీ యం సి ల నీటిని నిల్వ చేసుకునే విధంగా శ్రీశైలం రిజర్వాయర్ లో 854 అడుగుల పైన 60 టీ యం సి ల నీటిని "క్యారీ ఓవర్" గా నిలువ వుంచాలని బచావత్ ట్రిబ్యునల్ స్పష్టంగా పేర్కొందనీ, ఏదైనా అవసరం కోసం విద్యుత్ ఉత్పత్తి చేసిన నాన్ పీక్ అవర్స్ లలో " రివర్సబుల్ అర్బైన్లు " ఉపయోగించి నీటిని తిరిగి శ్రీశైలం రిజర్వాయర్ లోకి ఎత్తిపోసే వెసలుబాటు కూడా వున్న విషయాన్ని ఆయన గుర్తు చేసారు. కృష్ణా, తుంగభద్ర నదులపై నిర్మించిన ప్రాజెక్టులు తుంగభద్ర డ్యాం, జూరాల ప్రాజెక్టు, నాగార్జునసాగర్, పులిచింతల రిజర్వాయర్లు, ప్రకాశం బ్యారేజిలు అన్నీ జలకళలతో ఉంటే కేవలం శ్రీశైలం రిజర్వాయర్ లో మాత్రం నీరు అడుగంటే పరిస్థితి దాపురిస్తోందనీ, ఈ అంశంపై దృష్టి సారించడంలో ప్రభుత్వం విఫలమైనట్లుగా రాయలసీమ సమాజం భావిస్తోందన్నారు.



కృష్ణా జలాలను ఒడిసిపట్టి, వాటి సంరక్షణకు చేపట్టవలసిన కీలక అంశాలను దాటవేస్తూ గోదావరి కృష్ణా నదిని అనుసంధానం చేస్తే రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్ళు ఇస్తామని "ఏమార్చే" మాటలను విస్తృతంగా ప్రచారం చేయడం బాధాకరంగా ఉందన్నారు.

పాలకుల అలక్ష్యం వలన వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోక కరువు, వలసలతో సహజీవనం చేస్తున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలుపుదల చేసి, శ్రీశైలం ప్రాజెక్టు విధివిధానాలను కఠినంగా అమలుచేసి శ్రీశైలం రిజర్వాయర్ అడుగంటకుండా కాపాడి రాయలసీమ ప్రాంత త్రాగు, సాగునీటికి ఇబ్బందులు కలుగకుండా కాపాడాలని ప్రభుత్వానికి దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేసారు. సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి పాల్గొన్నారు.

## గమహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి ఏడు రోజుల జైలు శిక్ష

### మహిళల, బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఒకటవ పట్టణ సీఐ సుధాకర్ రెడ్డి

**నంద్యాల క్రైం, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన స్థానిక వ్యక్తి ఎస్.కరీముల్లా పై పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం గౌరవ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా అతనికి గౌరవ కోర్ట్ వారు ఏడు రోజుల జైల్ శిక్ష విధించి అతన్ని నంద్యాల జైలుకి తరలించారు. సమాజములో ఎవరైనా మహిళల, బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారము కఠినమైన చర్యలు తీసుకుంటామని ఒకటవ పట్టణ సీఐ సుధాకర్ రెడ్డి హెచ్చరించాడు.

# డిసెంబర్ 12న నంద్యాలలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్


**టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరించిన డాక్టర్ రామకృష్ణారెడ్డి.**
**12 విభాగాలలో పోటీలు**

**నంద్యాల నవంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో డిసెంబర్ 12వ తేదీ నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా బుధవారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో టోర్నమెంట్ బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల జిల్లా క్రీడాభారతి అధ్యక్షులు,శాంతినికేతన్ విద్యాసంస్థల సలహాదారు సుధాకర్, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 12వ తేదీన జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ నీర్యాంకింగ్ టోర్నమెంట్ లో 12 వివిధ వయసు కేటగిరీలలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందే వారు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్ర జట్టులో అవకాశం కల్పించబడుతుందన్నారు.

ఈనెల 6వ తేదీ లోపు ఎంట్రీలను ఆంధ్ర చెస్ అసోసియేషన్ వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. వయసు ధ్రువీకరణ పత్రాలు కూడా సమర్పించాలన్నారు. విజేతలుగా నిలిచిన వారికి ట్రోఫీలు,పతకాలు అందజేయడం జరుగుతుందని,నంద్యాల ప్రాంత చదరంగం క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, నంద్యాల క్రీడా భారతి కోశాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు చట్టరిత్యా నేరం - గ్రామ సర్పంచ్ షబ్బీర్ అహ్మద్

**బండి ఆత్మకూరు,నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):-** బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని పార్న పల్లె గ్రామ సర్పంచ్ షబ్బీర్ అహ్మద్ అన్నారు. బాల విముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పార్నపల్లి,సోమయాజుల పల్లె, లింగాపురం,ఈర్నపాడు,కాక నూరు,సింగవరం,రామాపురం తదితర గ్రామాల్లో గ్రామ సర్పంచులు,పంచాయతీ సెక్రటరీలు,అంగన్వాడీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది గ్రామాల్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం బాలికల విద్య రక్షణ ఆరోగ్యం అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కళలను సహకారం చేసుకునే అవకాశాలను దూరం దీంతో బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సుజాత,సచివాలయ సిబ్బంది,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



## ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు వేస్తాం...

### నిరుద్యోగ సమస్యను పూర్తిస్థాయిలో నిర్మూలిస్తాం

### -ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ




**ఆళ్లగడ్డ నవంబర్ 27 ప్రజా రిపబ్లిక్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో ఏదైతే అభివృద్ధిని ప్రజలు కోల్పోయారో.. ఆ అభివృద్ధిని తిరిగి తీసుకొని వచ్చి అభివృద్ధికి బాటలు వేస్తామని.. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ప్రత్యేక కృషి చేస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చారు. బుధవారం సాయంత్రం తమ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ సుమారు

రెండు వారాల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ప్రజల సమస్యలపై వాణిని వినిపించడం జరిగిందన్నారు. విజయవాడకి వెళ్ళినప్పుడు మంత్రులను కలిసి ఆళ్లగడ్డ లో ఏమేమి సమస్యలు ఉన్నాయి.. వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యల గురించి, నిధుల గురించి సంబంధిత మంత్రులను కలవడం జరిగిందన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నా రాష్ట్రం పైన అప్పులు మినీ బడ్జెట్ను చక్కగా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశాలలో పెట్టిన బడ్జెట్ కూడా కేవలం నాలుగు నెలల వరకు పెట్టిన మినీ బడ్జెట్ మాత్రమేనని మార్చి నెలలో ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయిలో బడ్జెట్ను ప్రవేశపెట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. ఈ మినీ బడ్జెట్లో ముఖ్యమైన సమస్యలు ఉన్నాయో ముఖ్యమైన అంశాలు ప్రభుత్వము చర్యలు తీసుకోవాల్సిన అంశాలు ఏవైతే ఉన్నాయో దానిమీద ఎక్కువగా దృష్టి ఉంచడం జరిగిందని తెలిపారు. రైతులకు సంబంధించినవి ఉద్యోగస్తులుకు సంబంధించినవి అలాగే ఉద్యోగ ,వ్యాపారాలకు సంబంధించినవి పూర్తిస్థాయిలో డిస్కషన్స్ చేసిన తర్వాతనే బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్షం ఎలాగో లేదు కాబట్టి ప్రతిపక్ష పార్టీ కూడా మేమే పోషించి ఎమ్మెల్యేలుగా మేము ఉన్నప్పుడు కూడా ఏవైతే డిస్కషన్స్ ఉన్నాయో బడ్జెట్ మీద డౌట్లు ఉన్నాయో అవన్నీ కూడా అసెంబ్లీలో మేము మాట్లాడటం జరిగిందని తెలిపారు. ఈరోజు ముఖ్యంగా చూసుకుంటే ఆళ్లగడ్డకు సంబంధించి కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయో వాటన్నిటికీ సంబంధించిన అంశాలపై ప్రతిపాదనలు తయారుచేసి సంబంధిత శాఖల మంత్రులను కలిసి విన్నవించినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఇంకా కొన్ని విద్యుత్ సబ్స్టేషన్లు కావాల్సిన అవసరం ఉందని మంత్రుల దృష్టికి తీసుకుని వెళ్లడమే కాకుండా ప్రపోజల్ కూడా పెట్టడం జరిగిందన్నారు. విద్యుత్తు పోల్స్ ఇస్తున్నప్పటికీ వాటికి సంబంధించిన మెటీరియల్స్ లేకపోవడం వల్ల కూడా గత ప్రభుత్వంలో చాలా మిస్ యూస్ జరిగిందన్నారు. ప్రస్తుతం మాత్రం ఆ పరిస్థితి రాకుండా మెటీరియల్స్ సప్లై చేయాలని విద్యుత్ శాఖ మంత్రిని కోరడం జరిగిందని తెలిపారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల కొరత లేకపోయినా సరైన వసతి సౌకర్యాలు లేక రోగులు ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని దీనిపై కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శ్రీరంగాపురం సీపీడబ్ల్యూఎస్ వాటర్ స్కీమ్ ద్వారా గ్రామాలకు రావాల్సిన తాగునీటి సమస్య గురించి కూడా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్ళినట్లు తెలిపారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని కేసి కెనాల్ తెలుగు గంగ అయకట్టు రైతులకు చివరి ఆయకట్టు వరకు నీటిని అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. మన ప్రాంతంలో దాదాపు 95,000 ఎకరాలు ఆయకట్టు ఉందని వీటికి సంబంధించి కూడా ఎక్స్ట్రా పంపులు పెట్టాలని కోరుతూ ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ ఛానల్స్ ఫీడర్ చానల్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని కొన్ని గ్రామాలలో తెలుగు గంగ కాలువ నీరు కళ్ళ ముందే పోతున్న వాడుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

ఆళ్లగడ్డ నియోజకవర్గం లో నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తామని జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని.. అలాగే మహిళలకు కూడా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అహోబిలం క్షేత్రంలో రోప్వే ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వివరించారు.

కొందరు వైసీపీ పార్టీలో ఏం క్యాడర్ ఉందో తెలియదు కానీ అనవసరమైన వ్యాఖ్యలు నాపై చేస్తే పబ్లిసిటీ వస్తుందన్న ఉద్దేశంతో పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారన్నారు

చాగలమర్రిలో ఐదేళ్ల బాలికపై జరిగిన దాడిని ఎందుకు ఖండించలేకపోతున్నారని అని వైసిపి నాయకులు ప్రశ్నించారు. చాగలమర్రి లో ఉన్న రాఘవేంద్ర పాఠశాల వైసిపి యాజమాన్యానికి సంబంధించిన స్కూలు కనుక ఖండించలేకపోవటం దురదృష్టకరమన్నారు

నేను ఒకటే చెబుతున్న ఏదైనా ఆధారాలు ఉంటే ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడండి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే కచ్చితంగా తిరిగి వారి పైన కేసులు పెడతామని ఈ సందర్భంగా వైసీపీ నాయకులను ఆమె హెచ్చరించారు

అనంతరం ఆళ్లగడ్డ తాలూకాలోని 14 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు కింద 9. 98.656 రూపాయల చిక్కులను అందించడం జరిగింది

## తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

### - మండల వ్యవసాయ అధికారిని స్వాతి

**బండి ఆత్మకూరు,నవంబర్ 27,( రిపబ్లిక్ న్యూస్):-** రానున్న రెండు మూడు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారిని స్వాతి సూచించారు.ఇందులో భాగంగా ఆమె బుధవారం తుఫాన్ ప్రభావం వల్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటను వర్షాలకు ముందు కోయరాదన్నారు. ఒకవేళ కోసిన పూర్తిగా ఆరని పనులను ఆరబెట్టేటప్పుడు ఎకరాకు 25 కేజీల చొప్పున ఉప్పు చల్లడం వల్ల నష్టాన్ని కొంతమేర నివారించవచ్చునని తెలిపారు.కలాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షానికి తడవడం వల్ల దాన్యం రంగు మారి మొలకెత్తి ప్రమాదం ఉందన్నారు.వీటి నివారణ కోసం క్వింటాల్కి పడి ఉప్పు,పొడి ఊక చల్లి దాన్యం పోగేసుకోవాలని చెప్పారు. దీనివల్ల ధాన్యం మొలకెత్తకుండా,చెడిపోకుండా ఉంటుందన్నారు. రైతులు వీటిని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించండి

**మహానంది, నవంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్)** విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించాలని మహానంది మండల ఏఈ ప్రభాకర్ రెడ్డి బొల్లవరం గ్రామంలో వినియోగదారులకు సూచించారు. విద్యుత్ బిల్లులు వినియోగదారులకు అందజేసిన 15 రోజుల లోపల చెల్లిస్తే ఎలాంటి సర్ చార్జీలు ఉండవని లేదంటే 25 రూపాయలు అదనంగా ప్రతి నెల సర్ చార్జీల రూపంలో వినియోగదారులు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించని వినియోగదారులకు సంబంధించి విద్యుత్ కనెక్షన్లు తొలగించబడతాయన్నారు. కావున అన్ని గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు ఇల్లు మరియు బోర్లు బావులు విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సహకరించాలని కోరారు.



## మైనారిటీ విద్యార్థులకు డిఎస్ సి -2024 కు ఉచిత కోచింగ్

### మైనారిటీల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

### రాష్ట్ర న్యాయ, మైనారిటి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి నవంబర్ 27(రిపబ్లిక్ న్యూస్):**

లిరాష్ట్రంలోని మైనార్టీల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ బద్ధంగా చర్యలు తీసుకోవడమే కాకుండా అమలు చేస్తున్నదని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో డీ ఎస్ సి -2024 ను కూటమి ప్రభుత్వం నిర్వహించబోతున్నదని తెలిపారు. ఇందులో భాగంగా డీఎస్ సి కి హాజరయ్యే రాష్ట్రంలోని మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. మైనారిటీ విద్యార్థులైన ముస్లింలు, క్రైస్తవులు (బి సి -సి ), సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు తదితరులుకు ఉచిత కోచింగ్ ప్రోగ్రామ్ను అందించడానికి అర్హులైన సంస్థలు ,

అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించినట్లు మంత్రి తెలిపారు.లి మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రఖ్యాత ప్రైవేట్ సంస్థలతో ఎంప్యానెల్ చేయడం ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం రాష్ట్రంలోని ఆసక్తిగల సంస్థలు, అభ్యర్థులు వెబ్ సైట్ పోర్టల్ ద్వారా లేదా డైరెక్టర్ కార్యాలయం, మైనారిటీల విద్యా అభివృద్ధి కేంద్రం, స్వాతి థియేటర్ ఎదురుగా, భవానీపురం, విజయవాడ-520012కి 10/12/2024న లేదా అంతకు ముందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర ముఖ్య వివరాలు తెలుసుకొనుటకు 0866-2970567

ఈ -మెయిల్ ఐడి: సంప్రదించవచ్చునని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మైనార్టీల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి మైనారిటీలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

## ప్రకృతి సౌందర్యం కలిగిన పర్యాటక ప్రాంతం.. విజయవనం (పుల్లయ్య పార్క్)



### రూ.1.4 కోట్లతో విజయవనం అభివృద్ధి.

### కార్తీక వన మహోత్సవం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.

**కర్నూలు, నవంబర్ 27, రిపబ్లిక్ న్యూస్ ::**

ప్రకృతి సౌందర్యం కలిగిన పర్యాటక ప్రాంతం..విజయవనం (పుల్లయ్య పార్క్) అని,రూ. 1.4 కోట్లతో విజయవనం అభివృద్ధి చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం కర్నూలు నగర శివార్లలోని వెంకన్న బావి దగ్గర గల విజయవనం (పుల్లయ్య పార్క్) లో జిల్లా అటవీ శాఖ అధికారి శ్యామల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయవనం పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణంతో అలరారుతోందన్నారు..విజయవనం రూ. 1.4 కోట్లతో అభివృద్ధి జరుగుతోందని, ప్రస్తుతం కోటి రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మరో రూ. 40 లక్షలతో యోగా పార్క్, పిల్లల ఆటలు ఆడే ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.. ఈ పార్కు ను పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు..పట్టణీకరణ నేపథ్యంలో అటవీ ప్రాంతం తగ్గిపోతోందని, అటవీ శాఖ ఆధ్వర్యంలో నగరవనాలను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు.. ప్రజలు సెలవు సమయాలలో కాలుష్య ప్రాంతాలకు దూరంగా ఉన్న ఇలాంటి ప్రాంతాలకు వచ్చి సమయాన్ని గడపడానికి అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.. నిత్యం పని ఒత్తిడితో గడిపే అధికారులకు మానసిక ప్రశాంతత కూడా అవసరమన్నారు..అధికారులు ఒత్తిడి ని అధిగమించి, మరింత ఉత్సాహంగా పని చేసేందుకు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతగానో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. పర్యాటకులు ప్రకృతి సౌందర్యం కలిగిన విజయవనాన్ని సందర్శించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**ఆట,పాటలతో ఉల్లాసంగా గడిపిన అధికారులు.**

నిత్యం పని ఒత్తిడి తో ఉండే కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు కాసేపు వాటిని మర్చిపోయి ఆట,పాటలతో ఉల్లాసంగా గడిపారు.., మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, వాలీ బాల్ ఆటల్లో పాల్గొన్నారు..జిల్లా కలెక్టర్ టగ్ ఆఫ్ వార్, వాలీ బాల్ ఆటల్లో, జాయింట్ కలెక్టర్ మ్యూజికల్ చైర్స్ లో అధికారులతో కలిసి ఆడారు.. టగ్ ఆఫ్ వార్, వాలీ బాల్ ఆటల్లో కలెక్టర్ టీం గెలుపొందింది.. తొలుత కలెక్టర్, జాయింట్ కలెక్టర్ విజయవనం లో మొక్కలు నాటారు... అనంతరం ఉసిరి చెట్టు వద్ద పూజాదికాలు నిర్వహించారు..

కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జడ్పీ సీఈవో నాసర రెడ్డి,

ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఏపీ ఎం ఐ పి పిడి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.







## జిల్లా పోలీసు కార్యాలయంలో కార్తీక మాస వనభోజన మహోత్సవం.

### జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్.

**కర్నూలు, నవంబర్ 27, రిపబ్లిక్ న్యూస్ ::**

కార్తీక మాసం పురస్కరించుకొని జిల్లా పోలీసు శాఖ పరిపాలనా విభాగం ఉద్యోగులు బుధవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలో కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ హాజరై ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ పోలీసు మినిస్టిరియల్ సిబ్బంది అందరితో కలిసి ఉసిరి చెట్టు క్రింద వనభోజనం చేశారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద భోజనం చేస్తే మంచి జరుగుతుందని, అందరూ ప్రతి సంవత్సరం ఈ విధంగా కుటుంబసభ్యులతో కలిసి ఇటువంటి కార్యక్రమాలను జరుపుకొని సంతోషంగా ఉండాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి . హుస్సేన్ పీరా , డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లాలోని పోలీస్ స్టేషన్లో పరిధిలోని పాఠశాలలు, కళాశాలలో అవగాహన

### గుడ్ టచ్ బాడ్ టచ్, మహిళా సంబంధిత నేరాలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్, లోన్ యాప్ మోసాలు, రహదారి భద్రతా నియమాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన

**నంద్యాల క్రైం, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో సంబంధిత పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు బుధవారం ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా విద్యార్థులకు డ్రగ్స్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, బాలికల సంరక్షణ చట్టం (ఫోక్సో చట్టం), సైబర్ క్రైమ్, రహదారి భద్రత నియమాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వివరించారు. బాలికలు మహిళలు ఏదైనా ఆపద సమయంలో డయల్ 100/112 కు ఫోన్ చేసి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని తెలియజేశారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,ఒక్కసారి అలవాటు పడితే అవి మీ జీవితాన్ని, మీ చుట్టూ ఉన్న వారి జీవితాలను నాశనం చేస్తాయి. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్లను క్లిక్ చెయ్యవద్దు, వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఓటిపిలను ఎవరితోనూ పంచుకోకూడదు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేసి సహాయం, సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు మరియు ఎవరైన మైనర్లు వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేసి వారి తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, రహదారిపై మీ కళ్ళ ముందు ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే డయల్ 100/112/108 ద్వారా సమాచారం అందించాలి. ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి.విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు.





printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com